మళ్లీ వైఎస్సార్‌సీపీదే గెలుపు

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మడకశిర నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. అన్ని మండల కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమావేశం నిర్వహించి పార్టీ సమన్వయకర్తలు శాంతమ్మ, ఈరలక్కప్పను పరిచయం చేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పర్యటనలో భాగంగా గుడిబండ మండలం ఫళారంలోని ఈరలక్కప్ప, హెచ్‌ఎంపల్లిలోని మాజీ మంత్రి నర్సేగౌడు, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రొళ్లలోని జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, నేతలు శివకుమార్, మహేంద్ర, స్టుడియో శ్రీనివాస్, హలుకూరు కాంతరాజు ఇళ్లను మంత్రి సందర్శించారు.



అగళిలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రంలో సమన్వయకర్తలు ఈరలక్కప్ప, శాంతమ్మ

- పేద ఈరలక్కప్పను సమన్వయకర్తగా నియమించిన ఘనత జగన్‌దే
- పేదవాళ్లకు టికెట్ ఇచ్చే దమ్ము చంద్రబాబుకు లేదు
- గెలుపే ధ్యేయంగా పని చేయడి
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మడకశిర/అగళి/గుడిబండ/అమరాపురం/రొళ్ల: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీదే గెలుపని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన వైఎస్సార్‌సీపీ పార్లమెంట్, నియోజకవర్గ సమన్వయకర్తలు శాంతమ్మ, ఈరలక్కప్పతో కలిసి మడకశిర, అగళి, గుడిబండ, అమరాపురంచ, రొళ్లలో మంత్రి పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఆయా మండలాలల్లో వారికి పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈసందర్భంగా ఆయా సమావేశాల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కడు పేదవాడైన ఈరలక్కప్పను పార్టీ సమన్వయకర్తగా నియమించడం ఎంతో గొప్ప విషయమన్నారు. చంద్రబాబుకు దమ్ము ధైర్యం ఉంటే పేదలకు పార్టీ టికెట్లు ఇవ్వాలని సవాల్ విసిరారు. చంద్రబాబు టికెట్లను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. తమ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప ప్రభుత్వ ఇంటిలో నివాసం ఉన్నారన్నారు. అవివాహితుడైన ఉపాధి హామీ పనికి వెళ్తున్నాడన్నారు. మడకశిర ప్రాంత ప్రజలు ఈరలక్కప్పను అదరించాలని కోరారు. వైఎస్ జగన్ ప్రజలనే నమ్ముకుని రాజకీయం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం దాదాపుగా నెరవేర్చిందని తెలిపారు. హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ మాట్లాడుతూ నియోజకవర్గ కార్యకర్తలు తనకు ఈ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ పార్టీ శ్రేణులు తనకు అండగా ఉండాలని కోరారు. కార్యకర్తలకు తాను అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. సంక్షేమ పథకాలే తమ పార్టీకి అండగా ఉంటాయని తెలిపారు. చంద్రబాబు గతంలో ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. అయితే వైఎస్ జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి పని ప్రజలను అదుకున్నారని, మరోసారి వైఎస్ జగన్‌ను సీఎం చేయాలని కోరారు. సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు వైటీ ప్రభాకర్‌రెడ్డి, అబ్దుల్ ఘని, పార్టీ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, జీబీ శివకుమార్, జెడ్పీటీసీలు అనంతరాజు, స్వారక్క, భూతరాజు, ఎంపీపీలు ఈరన్న, కవిత, మండల కన్వీనర్లు త్రిలోక్‌నాథ్, స్టూడియో శ్రీనివాస్, మాజీ మండల కన్వీనర్లు తిమ్మప్ప, శివప్రసాద్, మడకశిర పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు వీరక్యాతరాయప్ప, గగన, నేత్రావతి, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నాయి.

నేడు పురంలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

హిందూపురం: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం హిందూపురం విచ్చేస్తున్నట్లు సమన్వయకర్తలు శాంతమ్మ, టీఎస్.దీపిక శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 1, 2, 33, 34, 35, 36, 37, 38 వార్డుల కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో మెయిన్ రోడ్డు మేళాపురం క్రాస్ వద్ద ఉదయం 8:30 గంటలకు సమావేశం అవుతారన్నారు. నానెప్ప నగర్ కేవీఆర్ ఫంక్షన్ హాల్‌లో 9:30 గంటలకు 8, 9, 10, 11, 12 వార్డుల నాయకులతో సమావేశం ఉంటుందని తెలిపారు. 10:30 గంటలకు 21, 22, 23, 26, 30, 31, 32 వార్డులకు సంబంధించి చర్చి గ్రౌండ్ వద్ద సమావేశం జరుగుతుందన్నారు. సూగురు ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద 13, 14, 17, 18, 19, 20 వార్డుల నాయకులను కలుస్తారు. మధ్యాహ్నం 1 గంటకు 6, 15, 16 వార్డులకు సంబంధించి రైల్వే స్టేషన్ ఎదురుగా రహమత్పూర్ వద్ద సమావేశం ఉంటుంది. మధ్యాహ్నం 2 గంటలకు 3, 4, 5, 7, 29 వార్డులకు సంబంధించి స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ ఆఫీసు వద్ద సమావేశం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు 24, 25, 27, 28 వార్డుల నాయకులతో వీడీ రోడ్డులోని వాసవి ధర్మశాలలో సమేశం అవుతారని పేర్కొన్నారు.

చింత ఫలసాయం వేలం

మడకశిరరూరల్: గౌడనహళ్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం పంచాయతీలోని చింత ఫలసాయం వేలం పాట నిర్వహించారు. బాదపల్లప్ప అనే వ్యక్తి రూ.24 వేలకు వేలం దక్కించుకున్నారని ఈఓఆర్డీ శైలజ, గ్రామ కార్యదర్శి సావిత్రి తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని పంచాయితీ అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వ్యాపారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అనారోగ్యంతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి



నరసింహప్ప మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హిందూపురం అర్బన్: గోళ్లాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ నరసింహప్ప అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ దేవరాజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నరసింహప్ప మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శనివారం ఉదయం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

విషపూరిత గడ్డి తిని మూగజీవాల మృతి



మృతి చెందిన మూగజీవాలు

పావగడ: విషపూరిత గడ్డి తిని ఆంధ్ర సరిహద్దు వడ్రేవు సమీపం లోని బీకే హళ్లి పొలాల్లో శుక్రవారం 60 గొర్రెలు మృతి చెందాయి. వివరాలు.. వడ్రేవు గ్రామానికి చెందిన గొల్ల అంజప్ప, గోపాల్, రవి గొర్రెలు మేకలను సమీపంలోని బీకే హళ్లి పొలంలో మేత కోసం తీసుకెళ్లారు. పొలంలో ఉన్న విషపూరిత గడ్డిని తిన్న జీవాలు దాదాపు 60 అక్కడికక్కడే మృతి చెందాయి. ఘటనలో రూ.6 లక్షల దాకా నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న లారీ

పెనుకొండ రూరల్: పెనుకొండ 44వ జాతీయ రహదారిపై లారీ అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొంది. వివరాలు.. బెంగళూరు నుంచి ఢిల్లీ వెళ్తున్న పార్శిల్ లారీ పెనుకొండ జాతీయ రహదారి కియా మెయిన్ గేట్ ఎదురుగా శుక్రవారం తెల్లవారుజామున అదుపు తప్పి డివైరడర్‌ను ఢీ కొనింది. అయితే ఈ ప్రమాదంలో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. త్రుటిలో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

సజావుగా మండల సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ ఈరన్న

అమరాపురం: వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఈరన్న, ఎంపీడీఓ మునిస్వామి అధికారులకు సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తిలు మాట్లాడుతూ కొంతమంది కర్ణాటక బార్డర్‌లో విధులు నిర్వర్తిస్తున్న అంగన్‌వాడీలు సమయ పాలన పాటించడం లేదని సీడీపీఓ పద్మావతికి తెలియజేశారు. తగిన చర్యలు తీసుకుంటామని సీడీపీఓ పేర్కొన్నారు. తహసీల్దార్ రమేష్‌బాబు, ఏపీఎం తిప్పన్న, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



పంటల సాగుపై సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

లేపాక్షి: మండలంలోని గొంగటిపల్లి, చోళసముద్రం గ్రామాల్లో రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలను పుట్టపర్తి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రామసుబ్బయ్య, డాక్టర్ రవికిషోర్ శుక్రవారం పరిశీలించారు. రైతులు శ్రీనివాసరెడ్డి, రఘునాథరెడ్డి, ఆదిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు వేసిన మొక్కజొన్న, రాగి, వేరుశనగ, టమాట పంటపై యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. మొక్కజొన్న పంటకు ఆశించే కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలన్నారు. వేరుశనగలో వేరుకుళ్లు నివారణకు ఎక్సకోనజోల్ 500 మి.లీ., కాండం కుళ్లు తెగులు నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 80 మి.లీ. ఎకరానికి పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హిందూపురం వ్యవసాయ శాఖ డివిజన్ ఏడీ అల్తాఫ్ అలీఖాన్, ఏఓ శ్రీలత, ఏఈఓ పుష్పలత పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్

- మంత్రి ఉషశ్రీ చరణ్

సోమందేపల్లి: సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఉషా శ్రీ చరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని బుసయ్య గారిపల్లి, నాగినాయని చెరువు తండా, వెలుగు మాకులపల్లి, గుడిపల్లి చిన్నబాబయ్యపల్లి, తుంగోడు, కావేటి నాగేపల్లి, కూగటుమానుపల్లి, వెలిదడకల, పత్తికుంటపల్లి, గ్రామాల్లో జరిగిన ఆత్మీయ పలకరింపు యాత్రలో మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమపథకాలకు ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తమ ప్రభుత్వహయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత దక్కిందన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తల జోలికి టీడీపీ నాయకులు రావాలంటే నన్ను దాటి రావాలని అన్నారు. టీడీపీ, జనసేన ఎన్ని పార్టీలు కలిసొచ్చినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరని తెలిపారు. అన్ని విధాలా కార్యకర్తలకు తాను అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, ఎంపీపీ గంగాదేవి, వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, సర్పంచులు అంజినాయక్, నిర్మలమ్మ, గిరిజమ్మ, లలితమ్మ, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు నాగభూషణం రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు కొల్లప్ప, ఆది నారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు రమాకాంత్ రెడ్డి, కంబాలప్ప, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాసులు, రంగప్ప, నాగరాజు రావు, అశ్వర్థమ్మ, లక్ష్మీనరసప్ప, శివారెడ్డి, కిష్టప్ప, సీఆర్ వెంకట రామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలందించాలి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న తూనికలు, కొలతల శాఖ అధికారి శివశంకర్

పరిగి: ప్రభుత్వ చౌకధాన్య డిపోలలో, దుకాణాలు, అంగళ్లలో వినియోగదారులకు అందించే నిత్యావసర సరుకులు, వస్తువుల విక్రయాల తూనికల కొలతలలో తేడా ఉంటే సహించబోమని లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ శివశంకర్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన పరిగి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రం పరిగితో పాటు నరసాపురం, పైడేటి, విట్టాపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. పరిగిలోని చౌకధాన్య డిపో పరిధిలో ఎండీయూ వాహనాన్ని తనిఖీ చేశారు. అక్కడి ప్రజలకు అందుతున్న రేషన్ బియ్యం, చెక్కర, గోధుమ పిండి ఆహార పదార్థాల తూనికల, కొలతలపై ప్రజలతో ఆరా తీశారు. అనంతరం ఆయా గ్రామాలతో పాటు పరిగిలో దుకాణాలను, అంగళ్లపై విస్తృత తనిఖీలు చేశారు. ప్రధానంగా ఎమ్మార్పీకే వస్తువులు, కూల్ డ్రింక్‌లను విక్రయించాలని ఆదేశించారు.

మంత్రికి వినతి

రొళ్ల: మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు మాట్లాడుతూ రొళ్లలో టీటీడీ కల్యాణ మంటపం నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, అన్ని మండలాలకు రెగ్యులర్ విద్యుత్ ఏఈల నియామకం, వాల్టాచట్టం ఎత్తివేయాలని కోరారు. హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించారు.

గోకృపామృతంతో భూమి సారవంతం



మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్యం

హిందూపురం: గోకృపామృతాన్ని పంట పొలాల్లో చల్లుకోవడం ద్వారా భూమి సారవంతమై అధిక దిగుబడులు సాధించొచ్చని శాస్త్రవేత్త డాక్టర్ ఎంఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. కిరికెరలోని రాష్ట్ర పట్టు పరిశోధన, అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చాకి పట్టుపురుగుల పెంపకం శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండు రకాల సేంద్రియ ఎరువుల ద్రావణాలైనా గోకృపామృతం, ఒరిజినల్ వేస్ట్ డీకంపోజర్ తయారు చేసే పద్ధతిని ప్రయోగాత్మకంగా వివరించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఒకటి లేదా రెండు లీటర్లు తీసుకొని మరలా ఇదే విధంగా పొలాల్లో చల్లుకుని భూమిని సారవంతం చేసుకోవచ్చన్నారు. ఏడాది పొడవునా 365 రోజులు చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎస్ఎస్ఆర్‌డిఐ డైరెక్టర్ డాక్టర్ జె. సీతారాములు పాల్గొన్నారు.

సంత్‌సేవాలాల్ జయంత్యుత్సవ పోస్టర్ల విడుదల

పెనుకొండ: పట్టణంలోని తన కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాల పోస్టర్లను మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఉషశ్రీచరణ్ శుక్రవారం విడుదల చేశారు. జీవీఎస్ఎస్ నాయకులు శివశంకర్ నాయక్, గోరంట్ల జెడ్పీటీసీ పాలే జయరాంనాయక్, తిరుపాల్‌నాయక్ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. మంత్రి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాల మహోత్సవాలు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుత్తి మండలం సేవాఘడ్‌లో ఈనెల 13 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజనులు, భక్తులు, సామాన్యులు భారీగా తరలిరావాలని కోరారు.

నేడు ఆత్మీయ పలకరింపు

గోరంట్ల: మండలంలోని వడగేపల్లి పంచాయతీలోని గ్రామాల్లో నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ భర్త చరణ్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఆత్మీయ పలకరింపు నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప తెలిపారు. ఉదయం 7:30 గంటలకు బోయిలపల్లిలో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

మహిళలు అభివృద్ధిలో ముందుండాలి



మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక

హిందూపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అక్కచెల్లెమ్మలు అన్ని రంగాల్లో రాణించాలని సమన్వయకర్త టిఎస్.దీపిక అన్నారు. మున్సిపాలిటీలోని 2వ వార్డు చౌడేశ్వరి కాలనీ సచివాలయం వద్ద వార్డు కౌన్సిలర్ రామచంద్ర ఆధ్వర్యంలో మహిళా సంఘాల సమావేశ భవన నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం జగన్ ఉద్యోగ, ఉపాధి రంగాల్లోనే కాకుండా రాజకీయాల్లోనూ మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఆసరా, చేయూత ఇలా ఎన్నో పథకాల ద్వారా మహిళల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తూ అండగా ఉంటున్న జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. డ్వాక్రా మహిళలు కలిసి సమావేశాలు జరుపుకోవడానికి దశాబ్దాలుగా ఎమ్మెల్యేలుగా ఉంటున్న టీడీపీ నాయకులు ఒక సమావేశ భవనం నిర్మించలేక పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పదేళ్ల ఎమ్మెల్యే బాలకృష్ణ ఏం చేశారు?

గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న బాలకృష్ణ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. తాము 2వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లినప్పుడు మహిళలు సమావేశానికి భవనం నిర్మించాలని అడిగినట్లు తెలిపారు. అడిగిన వెంటనే నెలలోపే భవన నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందన్నారు. ఏదైనా చేసి చూపించే సత్తా వైఎస్సార్‌సీపీ ఉందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు మణి, నాయకులు మహేష్, పట్టణ బీ బ్లాక్ కన్వీనర్ బెల్లం నరేష్, పట్టణ మైనార్టీ కన్వీనర్లు అయూబ్ బేగ్, భాను, నవీన్, నాయకులు భారతి, వేణు, కుమార్, గంగాధర్, నరసింహులు, రామచంద్రారెడ్డి, శ్రీరాములు, ఇర్ఫాన్, బాబల్లి, మంజు, బాబాజాన్, అంజి, గుద్దం విశ్వనాథ్, రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ పురుషోత్తమరెడ్డి

చిలమత్తూరు: గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ పురుషోత్తమరెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ.. ఆదేపల్లి, సోముఘట్ట ఎస్సీ కాలనీలకు శుద్ధజల నీరు సరఫరా కావడం లేదని అక్కడ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుకు సూచించారు. తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. చరిత్రలో తొలిసారి సీఎం జగన్ నిర్ణయం వల్లన మండలంలో 4 వేల ఎకరాల చుక్కలు భూములు, అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లకు అవకాశం లభించిందన్నారు. జల్ జీవన్ మిషన్‌కు సంబంధించి నూతన అకౌంట్‌లను ప్రారంభించేందుకు ఏడుగురు స్వయం సహాయక సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఖాతా తెరవాలని ఏపీఎం భారతి తెలిపారు. ఇది వారంలోగా పూర్తి చేసి జల్ జీవన్ మిషన్ ద్వారా కుళాయి కనెక్షన్లు అందించేందుకు వీలవుతుందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఈశ్వరయ్య, సర్పంచ్‌లు సంధ్య, లక్ష్మీపతిరెడ్డి, జయశంకర్‌రెడ్డి, మురళీమోహన్,వైస్ ఎంపీపీ అంజలీదేవి, ఎంపీటీసీ కవిత, టి. కవిత, సనంహున్నా, రాఘవేంద్రరెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్లు హనుమంతరెడ్డి, దివాకర్‌రెడ్డి, అమరనాథ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రేపు వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ

హిందూపురం టౌన్: స్థానిక శ్రీకంఠపురంలో ఈనెల 4వ తేదీన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ ఉంటుందని వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. విగ్రహావిష్కరణలో జిల్లా వ్యాప్తంగా ఉన్నా వడ్డెర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం నాయకులు ప్రసాద్, నాగరాజు, అక్కులప్ప, వెంకటేష్, అశ్వర్థప్ప, హనుమప్ప, నారాయణస్వామి, దుర్గా నవీన్, శివ తదితరులు పాలొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

పెనుకొండ రూరల్: రూ. 15 లక్షలతో అమ్మవారిపల్లి చెరువు మరువ నుంచి చిన్నపరెడ్డిపల్లి గ్రామ సమీపం వరకు రోడ్డు నిర్మాణ పనులును చేపడుతున్నట్లు కాంట్రాక్టర్ నడిపి వెంకటరెడ్డి తెలిపారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

పావగడ: మెరుగైన ఫలితాలు సాధించాలని పాఠశాల ప్రిన్సిపాల్ తిప్పేస్వామి పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. తాలూకా లోని నిడుగల్ హోబళి కోడిగెహళ్లిలోని మొరార్జి దేశాయి వసతి పాఠశాలలో శుక్రవారం పాఠశాల 12 వ వార్షికోత్సవం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత చెందాలనే లక్ష్యంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మడివాల మాచయ్య జయంతి వేడుకలు



జ్యోతులను ఊరేగింపుగా తీసుకెళుతున్న మహిళలు

మడకశిర: పట్టణంలోని చాకలికుంటలో వెలసిన మడివాల మాచయ్య జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు మడివాల మాచయ్యను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు జ్యోతులను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. వేడుకల్లో రజక సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్, ఈ-కేవైసీ చేయించుకోవాలి

గుడిబండ: రబీలో సాగు చేసిన పంటలకు ఈ నెల 15లోపు ఈ-క్రాప్, ఈ-కేవైసీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వైవీ సుబ్బారావు రైతులకు సూచించారు. శుక్రవారం ఆయన కొంకల్లులో పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏడీఏ కృష్ణమీనన్, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

హిందూపురం టౌన్: స్థానిక ఎంజీఎం పాఠశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాధికారి గంగప్ప, ఎంజీఎం పాఠశాల హెచ్‌ఎం సామ్రాజ్యం ఆవిష్కరించారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై ఏపీఎంటీఎఫ్ పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏపీఎంటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దగిరి శ్రీనివాసులు, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చంద్రనాయక్, బాలకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెన్నోబులం, రమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కేశవరెడ్డి, రామాంజనేయులు, సురేష్, హరి, జనార్దన్, అన్సర్, ఇమ్రాన్, గోవర్ధన్, మల్లికార్జున రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకోడిపల్లిలో నీటి సమస్య పరిష్కారం

రొద్దం: మండలంలోని పెద్దకోడిపల్లిలో తాగునీటి సమస్య నెలకొనడంతో గ్రామస్తులు ఎంపీపీ చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీపీ శుక్రవారం తాగునీటి సమస్య ఉన్న ప్రాంతంలో పైప్ లైన్ ఏర్పాటు చేయించి, పరిష్కరించినట్లు గ్రామస్తులు నరసింహులు, రాము తదితరులు తెలిపారు.

ట్యాంకర్లతో తాగునీటి సరఫరా

పెనుకొండ రూరల్: మండలంలోని మునిమడుగు పంచాయతీ మోటువారిపల్లి గ్రామంలో తాగునీటి పథకం బోరు మరమ్మతుకు గురవడంతో నీటి సమస్య తలెత్తింది. స్పందించిన సర్పంచ్ అశ్వర్థనారాయణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా గ్రామస్తులకు తాగునీరు సరఫరా చేశారు.

అగళి ఎస్ఐగా వీరేష్

అగళి: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా వీరేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పుట్టపర్తి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

120 మందికి వైద్య పరీక్షలు

గుడిబండ: పీసీ గిరి సచివాలయ ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో పాటు స్పెషలిస్టులు వెంగలరావ్, రఘునందన్, తారకేశ్వర్ ఆధ్వర్యంలో 120 మందికి కంటి తదితర వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. కార్యకమ్రంలో ఉప సర్పంచ్ నాగలక్ష్మీ ఆనంద్, వైఎస్సాసీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.